మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక


విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :71 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 08-08-2024 పేజీలు :4 వెల : 2రూ

## సంకల్ప బలమే ప్రధానం:
### భారత అంధుల క్రికెట్ జట్టుతో సీఎం



**నమస్తే హైదరాబాద్ :** జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా, లక్ష్యాన్ని సాధించాలన్న సంకల్ప బలం మనలో ఉండటం ప్రధానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రిగారు న్యూయార్క్ నగరంలో భారత అంధుల క్రికెట్ జట్టు క్రీడాకారులను కలుసుకున్నారు. వారిని కలుసుకున్న సందర్భం తనకు లభించిన ఒక అమూల్యమైన అవకాశంగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి గారు అన్నారు. వారితో ఆప్యాయంగా కొద్దిసేపు ముచ్చటించారు. జీవితంలో ఎలాంటి సవాళ్లయినా ఎదుర్కొనే మానసిక స్థైర్యాన్ని వారి నుంచి నేర్చుకోగలమన్నారు. వారిలోని స్ఫూర్తిని అభినందిస్తూ వారికి ముఖ్యమంత్రి గారు శుభాకాంక్షలు తెలియజేశారు.




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, ఆగస్టు 7 : బీఆర్‌ఎస్ తరఫున ఎన్నికై కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), దానం నాగేందర్ (ఖైరతాబాద్), తెల్లం వెంకట్రావు (భద్రాచలం)పై స్పీకర్ అనర్హత వేటు వేసేలా అసెంబ్లీ కార్యదర్శికి ఉత్తర్వులు జారీచేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. దీంతో తీర్పును తర్వాత వెలువరిస్తామని జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి బుధవారం ప్రకటించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా దాఖలు చేసిన ఈ పిటిషన్లపై హైకోర్టు లోతుగా విచారణ జరిపింది. పిటిషనర్లు స్పీకర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన 10 రోజులకే హైకోర్టును ఆశ్రయించారని దానం, కడియం తరఫు న్యాయవాదులు తెలిపారు. గతంలో జరిగిన ఫిరాయింపులకు సంబంధించి కాంగ్రెస్ నాయకులు దాఖలు చేసిన పిటిషన్‌లో స్పీకర్‌కు నిర్దిష్ట గడువు నిర్ణయించేందుకు ఇద్దరు న్యాయమూర్తుల హైకోర్టు ధర్మాసనం నిరాకరించిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తాజా పిటిషన్లను కొట్టేయాలని, లేనిపక్షంలో ఆ పిటిషన్లను డివిజన్ బెంచ్‌కి నివేదించాలని కోరారు. దీనిపై పిటిషనర్ల తరఫు న్యాయవాదులు గతంలోనే వాదన వినిపించారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో స్పీకర్‌కు నోటీసులు జారీ చేయవచ్చని మణిపూర్ ఎమ్మెల్యేల కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. దీనికి అనుగుణంగా స్పీకర్‌కు హైకోర్టు నిర్దిష్ట గడువు విధించాలని కోరారు.

## మన పిల్లలను స్థానికేతరులుగా మారుస్తారా..



**నమస్తే హైదరాబాద్ :** మెడికల్ అడ్మిషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలు సరిగా లేని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. వీటి వల్ల మన పిల్లలే ఇక్కడ స్థానికేతరులుగా మారే అవకాశం ఉందన్నారు. 95శాతం స్థానికులకు ఉద్యోగాలు దక్కేలా కేసీఆర్

2లో

## బీఆర్‌ఎస్ పాలన చేనేతకు స్వర్ణయుగం




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, ఆగస్టు 7 : దశాబ్దాల పాటు దగాపడ్డ చేనేత రంగానికి బీఆర్‌ఎస్ పదేండ్ల పాలన ఓ స్వర్ణయుగమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బుధవారం చేనేత కార్మికులకు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల కష్టాన్ని, వారి కృషిని గుర్తుచేశారు. 'నరాలను పోగులుగా, రక్తాన్ని రంగులుగా, గుండెలను కండెలుగా, చెమట చుకల్ని చీరలుగా, పేగులను వస్త్రాలుగా అందించి మనిషికి నాగరికతను అద్దిన చేనేత కార్మికులందరికీ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు' అని తెలిపారు.సమైక్య పాలనలో దగాపడ్డ చేనేత రంగానికి.. బీఆర్‌ఎస్ పదేండ్ల పాలన దేశ చరిత్రలోనే స్వర్ణయుగమని అన్నారు. నేత కార్మికుల కష్టాలు తెలిసిన నాయకుడు.. మగ్గానికి మంచిరోజులు తెచ్చిన దార్శనికుడు.. వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టిన పాలకుడు కేసీఆర్ అని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ఆరేండ్ల బడ్జెట్ రూ.600 కోట్లే ఉంటే, బీఆర్‌ఎస్ పాలనలో ఏడాదికి రూ.1200 కోట్లు అని వివరించారు. దేశంలోనే తొలిసారి 50 శాతం సబ్సిడీతో 'చేనేత మిత్ర', నేతన్నకు చేయూత పేరుతో త్రిఫ్ట్ ప్రత్యేక పొదుపు పథకం, 'నేతన్నకు

2లో

## మై హోమ్ గ్రూప్‌నకు మూడు ప్రతిష్టాత్మక కేంద్ర అవార్డులు..

**నమస్తే హైదరాబాద్ :** పారిశ్రామిక రంగంలో విశేష సేవలందిస్తున్న మై హోమ్ గ్రూప్‌నకు అరుదైన గౌరవం లభించింది.. నిర్మాణ రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకొని, వినియోగదారుల అభిమానాన్ని చూరగొంటున్న మై హోమ్ గ్రూప్‌నకు కేంద్రం నుంచి మూడు ప్రతిష్టాత్మక అవార్డులు వరించాయి.. కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మైనింగ్ కంపెనీలకు అందించే 5 స్టార్ రేటింగ్ అవార్డ్స్ ప్రదానోత్సవం ఢిల్లీ వేదికగా బుధవారం జరిగింది.. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ అవార్డులను మైనింగ్ కంపెనీల ప్రతినిధులకు ప్రదానం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 10 గనులకు 5 స్టార్ రేటింగ్ రాగా.. అందులో మై హోం గ్రూపునకు చెందిన 3 మైన్లకు ఫైవ్ స్టార్ రేటింగ్ దక్కింది.. తెలంగాణలో చౌటుపల్లి మైన్ కి, మేళ్లచెరువు మైన్, ఏపీలోని శ్రీజయజ్యోతి మైన్‌కి 5 స్టార్ రేటింగ్ అవార్డులు దక్కాయి.. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా మై హోమ్ ఇండస్ట్రీస్ ఎండీ జూపల్లి రంజిత్ రావు.. శ్రీజయజ్యోతి సిమెంట్స్, మేళ్లచెరువు, చౌటుపల్లిలోని మైహోం గనులకు మూడు 5 స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్నారు.గనుల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ దేశవ్యాప్తంగా ఉన్న గనులు.. వాటి సామర్థ్యాలను అంచనా వేసి.. 5-స్టార్ రేటింగ్ కేటాయిస్తుంది.



ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ప్రాథమిక లక్ష్యం దేశంలోని ఖనిజ వనరులను (ఆన్‌షోర్ %-% ఆఫ్‌షోర్ ) క్రమబద్ధంగా, శాస్త్రీయంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తుంది. గనుల సామర్థ్యం. నాణ్యత, వసతులు, భద్రతా, సిబ్బంది రక్షణ.. తదితర అంచనాలతో ఈ అవార్డులను ప్రధానం చేస్తుంది. దీనిలో భాగంగా 2022-23 సంవత్సరానికి గాను.. గనుల పనితీరును అంచనా వేసి దేశవ్యాప్తంగా ఉన్న 68 గనులకు 5స్టార్ రేటింగ్ ఇచ్చింది.. వీటిలో మై హోమ్ గ్రూప్ పరిధిలోని మూడు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ దక్కింది..ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మైనింగ్ ద్వారా దేశ అభివృద్ధి జరుగుతుందన్నారు. కాగా.. 5స్టార్ రేటింగ్ సాధించిన 68 మైన్స్ లో మూడు మై హోమ్ గ్రూప్ నకు లభించడం పట్ల పారిశ్రామిక రంగంలోని పలువురు ప్రముఖులు.. మై మోమ్ ఇండస్ట్రీస్ కు అభినందనలు తెలియజేశారు.

## నాడు తప్పయితే.. నేడు ఒప్పేలా?



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, ఆగస్టు7 'పదవీ విరమణ చేసిన ఐఏఎస్, పోలీస్ అధికారులను తిరిగి ప్రభుత్వంలో నియమించడం దారుణం. కేసీఆర్ ప్రభుత్వం తక్షణం ఇలాంటి అధికారులను తొలగించాలి. మేము దీనిపై అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. రిటైర్డ్ అధికారులను ప్రభుత్వం నుంచి తొలగించాలి' ఇదీ పీసీసీ అధ్యక్షుడిగా, మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్నపుడు 2020 జూన్ 25న రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్య.ప్రతిపక్షంలో ఉన్నపుడు ఆ విధానాన్ని తీవ్రంగా తప్పుబట్టిన ఆయన ఇప్పుడు ముఖ్యమంత్రిగా అవే విధానాలను కొనసాగిస్తున్నారు. విరమణ పొందిన అధికారులనే నియమిస్తూ ద్వంద్వ వైఖరిని బయట పెట్టుకున్నారు. ఇప్పటికే పోలీస్, నీటిపారుదల శాఖల్లో పలువురిని నియమించగా, తాజాగా హైదరాబాద్ జలమండలిలోనూ మరో విశ్రాంత ఉద్యోగిని కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసి మాటలకు, చేతలకు ఏమాత్రం పొంతనలేదని రేవంత్‌రెడ్డి నిరూపించుకున్నారు. ఇదే విషయంపై ఉద్యోగవర్గాలు తీవ్రంగా మండిపడుతున్నాయి.

# బీఆర్ఎస్ పాలన చేనేతకు స్వర్ణయుగం

బీమా' పేరుతో 5 లక్షల రూపాయల ధీమా 36 వేల మంది నేతన్నల కుటుంబాలకు కొండంత అండగా ఉన్నాయని వెల్లడించారు. 10,150 మంది చేనేత కార్మికులకు రూ.లక్ష వరకు రూ.29 కోట్ల రుణాల మాఫీ చేసి, ఆసరా పెన్షన్‌తో ఆపన్న హస్తం అందించి.. పద్మశాలీల ఆత్మగౌరవం పెంచే చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు.

# మన పిల్లలను స్థానికేతరులుగా మారుస్తారా..

చేశారని.. అదే పద్ధతిని విద్య విషయంలోనూ అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్‌కు ఏ అంశంపైనా స్పష్టత లేదని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం గుడ్డెద్దు చేనులో పడ్డట్టు ఉందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. ఏ అంశంపైనా స్పష్టత లేదని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుపై ఆలోచన లేదన్నారు. ఎంబీబీఎస్ అడ్మిషన్లకు వైద్యవిద్యా శాఖ ఇచ్చిన జీవోతో తెలంగాణ బిడ్డలు తెలంగాణకు స్థానికేతరులుగా మారే ప్రమాదముందని హరీష్ ఆందోళన వ్యక్తం చేశారు. నీళ్లు, నియామకాలు, నిధుల తెలంగాణ ఆకాంక్షలను కేసీఆర్ నెరవేర్చారు. నీళ్లు, ఉద్యోగాలు దక్కాయి. తెలంగాణ రాకముందు 40 శాతం ఉద్యోగాలు స్థానికేతరులకు దక్కేవి. కేసీఆర్ 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా జీవో 124 తీసుకొచ్చారని హరీష్ రావు గుర్తు చేశారు. విద్య అడ్మిషన్లను ఉమ్మడి రాష్ట్రంలోని పాత పద్ధతి కింద 15 శాతం ఓపెన్ కాంపిటీషన్ మరో పదేళ్ల పాటు ఇవ్వాలని విభజన చట్టంలో ఉందని గుర్తు చేశారు. 1979లో జీవో 644లో విద్యా ప్రవేశాల్లో స్థానికతను ఆంధ్రా, తెలంగాణ, రాయలసీమకు నిర్ణయించారు. ఆ ప్రాంతాల్లో నాన్ లోకల్ విద్యార్థులకు అవకాశం ఉండదన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని డివిజన్ లలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్స్ కాలనీలోని పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై మంగళవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారుల తో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీలోని సమస్యలపై కాలనీ వాసులు ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తెచ్చారు.మిగిలిపోయిన రోడ్ల నిర్మాణము పనులను పూర్తి చేయాలని, మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ ఎమ్మెల్యే గాంధీని కోరారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ సంతులిత, సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు.దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, అసంపూర్తి గా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు.ముఖ్యంగా డ్రైనేజి,మంచి నీరు , రోడ్లు , వీధి దీపాలు, ఎలక్ట్రికల్ సంభందిత సమస్యలను కాలనీ వాసులు వారి దృష్టికి తెచ్చారు.సమస్యలపై సానుకూలంగా స్పందించి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డ్రైనేజీ, రోడ్లు,మంచి నీరు,విద్యుత్ దీపాలు వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు డీఈ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్, సైదేశ్వర్ రావు,దీపక్ కాలనీ వాసులు గోపి, సిద్దార్థ్, అరుణ్, అజిత్, ప్రభాకర్, వెంకటేశ్వరరావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం - పచ్చదనంపై ప్రజలకు అవగాహన కల్పించి భాగస్వామ్యం చేయాలి: కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి




పోచారం ఆగస్టు 7 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపాలిటి లోని ఆర్ జి కే 9వ వార్డులో ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్వచ్ఛ పోచారం నిర్మాణానికి ఐటీసీ మరియు పోచారం పురపాలక సంఘం సంస్థలు సంయుక్తంగా, నిర్వహిస్తున్న ఒక మంచి కార్యక్రమం. ఈ కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించి భాగస్వాములను చేయాలి ఇంటి దగ్గర ఉన్న వ్యర్థాలను తడి పొడి కొత్తగా వేరుచేసి వేరువేరు డబ్బాలలో వేయడం వల్ల తడి చెత్తను సారవంతమైన సేంద్రియ ఎరువుగా తయారుచేసి మొక్కలకు ఉపయోగించవచ్చు, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే సుచి, శుభ్రత పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి తో ఎదగాలి





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 7: నేటి యువత స్వయం ఉపాధితో ఎదగాలని మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో వెంపటి గ్రామానికి చెందిన చిర్ర నరేష్ ఏర్పాటు చేసుకున్న నూతన సనా మొబైల్ షాపును బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ... నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు, పోలేపాక రామచంద్రు, మద్ది కృష్ణమూర్తి, యమ గాని బిక్షం,వెంపటి మాజీ సర్పంచ్ అబ్బ గాని పద్మ సత్యనారాయణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నర్సయ్య, పెండెం రామ్మూర్తి, గంగరాజు, తునికి సాయిలు, గుండగాని అంజయ్య, పులుసు వెంకటనారాయణ, ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : మొక్కలను పెంచాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం,మనందరి బాధ్యతని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అన్నారు.బుధవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లిలోని చిన్న పెద్ద చెరువు వద్ద నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఇరిగేషన్ అధికారులు నిర్వహించిన కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు,డివిజన్ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు పెంచడం వల్ల సహజంగానే ప్రకృతి వరప్రసాదంగా అందరం ఉచితంగా స్వచ్ఛమైన ఆక్సిజన్ ను పొందవచ్చు అంటూ స్వచ్ఛదనం పచ్చదనం అందరి సామాజిక బాధ్యత అని అన్నారు.మొక్కలు నాటడం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు వర్షాలు విరివిగా పడి పాడి పంటలతో అందరూ సుఖ సంతోషాలతో జీవిస్తారని ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం అలవాటు చేసుకోవాలిని అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ సంజయ్, ఇరిగేషన్ ఏఈ నాగరాజు ,ఎంటమాలజీ ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్గనైజర్ శ్రీకాంత్,జి.హెచ్.ఎం.సి అధికారులు,డివిజన్ నాయకులు,గోపనపల్లి వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు పచ్చదనమే ప్రధానం :

## శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : మానవ మనుగడకు పచ్చదనం ఆరోగ్యకర వాతావరణంతోనే ముడిపడి ఉన్నదని దానిని పెంపొందించుకోవటంలో ప్రతి ఒక్కరు పాటుపడాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మొక్క నాటడంతోనే సరిపెట్టుకోకుండా మహావృక్షమయ్యేంత వరకు సంపూర్ణ రక్షణ బాధ్యతను తీసుకోవాలన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం జోన్‌లోని పలు ప్రాంతాలలో జోనల్ కమీషనర్ పర్యటించి అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా బర్లకుంట లేక్‌లో స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. కాలనీ వాసులకు , వాకర్లకు మొక్కలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల విస్తరణలో భాగంగా ఏ ఒక్క చెట్టును తాము కొట్టడం లేదని సురక్షితమైన విధానంలో ఇతర ప్రాంతానికి తరలించి తిరిగి నాటుతున్నట్లు తెలిపారు. స్వచ్ఛ పరిసరాలతో పాటు పచ్చని పరిసరాలే ఆహ్లాదానికి దోహదపడతాయని, ఇందుకోసం తమ బయోడైవర్సిటీ విభాగం ఆధ్వర్యంలో విరవిగా



మొక్కలు నాటడం, సెంట్రల్ మీడియం, కూడళ్లను మరింత పచ్చదనంతో కళకళలాడేలా చర్యలు చేపడుతున్నట్లు జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 9 వరకు జోన్ వ్యాప్తంగా మొక్కల పంపిణీని చేపడతామని, కాలనీలలో ఖాళీ స్థలాలు , కమ్యూనిటీ హాళ్లు, రహదారుల పక్కన విధిగా వాటిని నాటి సంరక్షించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉద్యమంలా ఈ కార్యక్రమాన్ని చేపడితే పచ్చదనం మరింత పెరిగి ఆరోగ్యకర వాతావరణం నెలకొంటుందని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో డీసీ రజనీకాంత్‌రెడ్డి, డీడీ అనీల్‌కుమార్, ఇరిగేషన్ అధికారులు, మధులిక ,జిహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

# తల్లుల దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి . మాజీ చీఫ్ విప్ దాస్యం



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి గ్రామ దేవతల దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి, పోచమ్మ, మైసమ్మ, పెద్దమ్మ తల్లుల చల్లని చూపులు భక్తులపై ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, పిల్లాపాపలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అమ్మవారిని వేడుకున్నారు. 54 వ డివిజన్ పోచమ్మ కుంటలోని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున డప్పుచప్పులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. మహిళలు ప్రత్యేకంగా భక్తిశ్రద్ధలతో బోనాలను చేసి, మొక్కులు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, సంఘం సభ్యులు కందికొండ వేణుగోపాల్, అశోక్, శ్రీను, సదానందం, జనార్దన్, కొమురయ్య, శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు నరెడ్ల శ్రీధర్, కేశోజు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## నవ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో నాగ పంచమి ప్రాముఖ్యత




నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కేశవ నగర్ దగ్గరలో ఉన్న క్యాతంపల్లి గ్రామంలో శ్రీ ఔషధీశ్వర మానసా దేవి సహిత గౌరవనీశ్వర స్వామి దేవాలయంలో నాగుల పంచమి సందర్భంగా విశేష పూజలు ఉంటాయని దేవాలయ చైర్మన్ గంటా పవన్ కుమార్ శర్మ తెలిపారు ఈ సందర్భంగా నాగుల పంచమి గురించి వారు వివరిస్తూ శ్రావణమాసం శుద్ధ పంచమి రోజును నాగ పంచమి అంటారని. బ్రహ్మదేవుడు, ఆదిశేషువును అనుగ్రహించిన రోజు అన్నమాట. "నాగులచవితి" మాదిరిగానే "నాగ పంచమి" నాడు నాగ దేవతను పూజించి, పుట్టలో పాలు పోస్తారు. నాగ పంచమి రోజున నాగ దేవతను పూజించిన వారికి, సంవత్సరం పొడుగునా ఏ సమస్యలూ లేకుండా, అన్నీ సవ్యంగా నెరవేరుతాయి. అంతా అనుకూలంగా ఉంటుంది. చలి చీమ నుండి చతుర్ముఖ బ్రహ్మ వరకు, రాయి – రప్ప, చెట్టు – చేమ, వాగు – వరద, నీరు – నిప్పు, అన్నిటా అందరిలోనూ దైవత్వాన్ని దర్శించే విశిష్టమైన సంస్కృతి హిందువులది. హిందువుల దృష్టిలో పాము కుడా పరమాత్మ స్వరూపమే. వేయి పడగల ఆదిశేషుడు విష్ణుమూర్తి కి పాన్పు. వాసుకి పమేస్వరుడి కంఠాభరణం. వినాయకుడు నాగ యజ్ఞోప వీతుడు అని. నాగ జాతి జననం గురించి వివరిస్తూ,.. కశ్యప ప్రజాపతికి, కద్రువ దంపతులకు అనంతుడు, తక్షకుడు, వాసుకి, ననినాగుడు, శంఖుడు, కర్కోటకుడు, ఉగ్రకుడు పిందారకుడు, హహుషుడు, ఐరావతుడు మొదలగు వారు జన్మించి కనబడిన వారినల్లా కాటు వేస్తూ భయభ్రాంతులను చేయసాగారు. దాంతో సకల దేవతలు బ్రహ్మను వేడుకోగా ఆయన కోపించి తల్లి శాపానికి గురై వారంతా నశిస్తారని శపించాడు. అప్పుడు వాసుకి మొదలైన నాగులంతా విధాత ముందు వినమ్రులై " మమ్మల్ని మీరే సృస్టించి మాకీ విధంగా శాపమివ్వడం న్యాయమా " అని వేడుకున్నారు. విషయుక్తం గా పుట్టినంత మాత్రాన అందర్నీ కాటువేసి ప్రాణికోటిని నశింప జేయడం తప్పు కదా ' నిష్కారణం గా ఏ ప్రాణినీ హింసించరాదు. గరుడ మంత్రం చదివే వారిని, ఔషధ మని సమేతులను తప్పించుకు తిరగండి. దేవతా విహంగ గణాలకు, జ్ఞాతులైన మీరు మీమీ స్థాన గౌరవాలను నిలిపుకోండి. వాయుభాక్షకులై సాదుజీవులు గా మారండి. మీ నాగులంతా ఆటలా వితల పాతాళ లలో నివాసం చేయండి అని బ్రహ్మ శాసించగా వారంతా ఆయన ఆజ్ఞను శిరసావహించారు. దాంతో దేవతలంతా నాగులను ప్రశంసించారు. భూలోక వాసులంతా ప్రార్ధనలు చేశారు నాగులకు. దివ్య ప్రభావ సంపన్నమయిన నాగజాతికి కృతజ్ఞతాపూర్వకం గా నాగుల జన్మదినమైన నాగపంచమి రోజున వారిని పూజచేయడం మొదలు పెట్టారు. వైదిక కాలం నుండి కార్తీక మాసం ఐదవ రోజు పంచమి ఉత్సవాలు జరుపుకునే సంప్రదాయం దేశమంతా ఉంది. పుట్టలో ఆవుపాలు, వడపప్పు , చలిమిడి, అరటిపండ్లు, నైవేద్యం గా సమర్పిస్తారు. పార్వతీ దేవికి పరమేశ్వరుడు చెప్పినట్లు గా పురాణాలలో చెప్పడం జరిగినది. ఓ పార్వతీ దేవి... శ్రావణ మాస శుక్ల పంచమినాడు నాగారాధన చేయడం అత్యంత శ్రేష్టమైనది. ఈ నాగ పంచమి నాడు ద్వారానికి ఇరువైపులా సర్ప చిత్రాలను గోమయంతో రాసి పూజ చేయడం ఎంతో శుభప్రదం. చతుర్థి రోజున ఉపవాస వ్రతాన్ని ఆచరించి పంచమి రోజున బంగారం వెండి , కర్రతోగానీ, లేదా మట్టితోగానీ వారి వారి తాహతుని అనుసరించి ఐదు పడగల పామును చేయించాలి. లేదంటే పసుపు, చందనంతోగానీ ఏడు తలల పాము చిత్ర పటములు గీచి ఆ రూపాలకు జాజి, సంపెంగ, గన్నేరు ఇత్యాది పుష్పాలతో పూజించాలి. పాయసము, పాలు నివేదన చేయాలని పరమేశ్వరుడు వివరించాడని పురాణాలు చెబుతున్నాయి. శ్రావణమాసం, శుక్ల పక్షంలోని పంచమి తిథి నాడు నాగపంచమి పండుగ వస్తుందని శాస్త్ర వచనం. ఇదేవిధంగా కార్తీక మాసంలో వచ్చే శుక్ల పంచమినాడు జరుపుకునే నాగ పంచమి కూడా ఈ సంప్రదాయానికి చెందినదేనని పండితులు అంటున్నారు. అందుచేత శ్రావణమాసమున వచ్చే నాగపంచమి రోజున నాగదేవతను పూజించాలి. నాగచతుర్థి రోజున (నాగపంచమికి ముందురోజు) ఉపవాస వ్రతాన్ని ప్రారంభించాలి. గరుడ పంచమిగా పిలువబడే నాగపంచమి రోజున సూర్యోదయానికి ముందేలేచి శుచిగా స్నానమాచరించి , ఇంటిని శుభ్రం చేసుకోవాలి. ఇంటి గడప, పూజగదిని పసుపు, కుంకుమలు, పుష్పాలతో అలంకరించుకోవాలి. నాగదేవత ప్రతిమకు నేతితోనూ, పాలతోనూ అభిషేకం చేయించి పెరుగును నైవేద్యంగా పెట్టాలి. పూజ అయ్యాక బ్రాహ్మణుడికి తాంబూలం, పానకం, వడపప్పులతో సహా ఈ నాగప్రతిమను దానంగా ఇవ్వాలి. నాగపంచమి రోజంతా ఉపవాసం ఉండి రాత్రి జాగరణ చేయాలి. ఈ విధంగా చేసిన వారికి నాగరాజులు అనుగ్రహిస్తారని పురాణాలు చెబుతున్నాయి. అంతేగాకుండా పాపాల నుంచి విముక్తి లభించడం , సర్ప భయం తొలగిపోవడం వంటివి జరుగుతాయి. 09-08-2024 శుక్రవారం ఉదయము 08-00 గంటలకు నాగుల పంచమి సందర్భంగా నవ నాగులకు విశేషముగా అభిషేకము నిర్వహింపబడుతుందని విశేషమైనటువంటి పర్వదినమున సర్ప ఆరాధన చేసిన సర్ప దోషములు తొలగిపోతాయని ఆలయ వ్యవస్థాపకుడు గంట సీతారామారావు తెలిపారు నాగేంద్ర స్వామి విశిష్టత అత్యంత ఉత్కృష్టమైనది విష్ణుమూర్తి శేష పాన్పు పై నిద్రిస్తున్నట్టుగా శివుడికి కంఠాభరణం గా గణపతి నాగ యజ్ఞోపవీతాన్ని ధరించినట్టు సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని నాగరూపంలో సమస్త దేవతలకు ఈ నాగేంద్ర స్వామితో ఏదో విధంగా సంబంధం ఉండనే ఉంటుంది ఇంతటి మహోత్కృష్టమైన ఈ నాగేంద్ర స్వామి ఉపాసన ఆరాధన సమస్త ప్రాణికోటిని రక్షించుటయే గాక మానవులకు ఇహపర సుఖములకు మోక్షానికి హేతువైన శుద్ధాత్మ జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది అని వివరించారు.

## తండాలు గ్రామపంచాయతీలు చేసిన ఘనత కేసీఆర్ ది :పసునూరి నవీన్



నమస్తే హైదరాబాద్ ( పాలకుర్తి ప్రతినిధి):గత తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు,పరిపాలన సౌలభ్యం కొరకు గిరిజన ప్రజలకు బాగా ఉపయోగ పడుతాయి అన్నారు. తండాలోని దుబ్బ తండ, మేకల తండలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పడిన సందర్భంగా ఆ తండాల ప్రజలు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి బాణచంచ పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.మా తండాలలో మా పరిపాలన మా రాజ్యం మాదే అనే భావన ప్రజలకు కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం మాచర్ల ఎల్లయ్యబీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శినల్ల నాగిరెడ్డి,పాలకుర్తి మాజీ ఎంపీపీ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఆలయ ఉద్యోగులకు సన్మానం



నమస్తే హైదరాబాద్ ( పాలకుర్తి ప్రతినిధి):శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జూనియర్ అసిస్టెంట్లుగా పని చేసి బదిలీపై వెళ్తున్న ఆలయ ఉద్యోగులను ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న ఆలయ అర్చకులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ ఉద్యోగి బదిలీ సహజమన్నారు.ఆలయ అభివృద్ధికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఆలయంలో పనిచేసిన జూనియర్ అసిస్టెంట్ బండారు శ్రీనివాస్, శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయం కొడవటూరు, బోనగిరి అశోక్ శ్రీ కోదండ రామస్వామి ఆలయం నవాబుపేటకు బదిలీ అయ్యారు.

## విద్యార్థి అదృశ్యం ..



ఘట్ కేసర్ ఆగస్టు 7 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి ఎదులాబాద్ గ్రామంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థి అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది,టి జి ఎస్ డబ్లు ఆర్ జూనియర్ కళాశాల ఉప్పల్ (ఎదులాబాద్ క్రైట్స్ కాలేజీలో) ఇంటర్ ఫస్ట్ ఇయర్ (ఎం ఎల్ టి) కోర్సు చేస్తున్న విద్యార్థి దామర వినయ్ (16). ఈ నెల 06వ తేదిన సాయంత్రం 4 నుండి 5 గంటల సమయంలో ఎవ్వరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కళాశాల నుండి బయటికి వెళ్ళి,తిరిగి రాకపోవడంతో కలశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు,ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు విద్యార్థి అదృశ్యనికి గల కారణాలు తెలియరాలేదు,అదృశ్యమైన సదురు విద్యార్థికి చదువు పై ఆసక్తి లేదు అని సదురు కళాశాల ప్రిన్సిపాల్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## యలమంచి ఉదయ్ కిరణ్ యువసేన ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేసిన వి.జగదీశ్వర్ గౌడ్,బండి రమేష్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్: చిన్నతనంలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించేలా కృషి చేయాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్,కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ లు పిలుపునిచ్చారు.బుధవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ లోని ప్రభుత్వ పాఠశాలలో యలమంచి ఉదయ్ కిరణ్ యువసేన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు,దేశానికి వన్నెతెచ్చేలా విద్యార్థులను తీర్చిదిదలని ఉపాధ్యాయులను కోరారు,అనంతరం ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,వీరేందర్ గౌడ్,మన్నెపల్లి సాంబశివరావు,కృష్ణ గౌడ్,తిరుపతి, తాండ్ర రామచందర్,శ్రీకాంత్,రవి కుమార్,రవిపాటి వెంకటేశ్వరలు,ఆలపాటి శివాజీరావు,రవి,సత్యం,శరత్,వినయ్, వంశీ,ప్రవీణ్,శేఖర్,సాయి,వాసు,వినోద్, నాని,చిరంజీవి,బాబ్జి, శ్రీనివాస్,విజయ్ు, సుదర్శన్,సత్యనారాయణ ,ప్రసాద్,అనిల్,లోకేష్,పద్మిని,రాంబాబు, సురేష్,నవీన్, శ్రీకాంత్, గణేష్, రాజశేఖర్,బాబు, భాస్కర్, ముఖేష్, ప్రధానోపాధ్యాయురాలు వసుందర , యూసుఫ్, మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జాగృతి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా పోగుల చంద్రశేఖర్ రెడ్డి

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 7: తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన పోగుల చంద్రశేఖర్ రెడ్డి రెడ్డి జాగృతి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా బుధవారం నియమాకమయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రెడ్డి జాగృతి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, తన ఎన్నికలకు సహకరించిన రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సురుకంటి నర్సిరెడ్డి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఆగష్టు 12న దివ్యాంగ పిల్లలకు ఉపకరణాల నిర్ధారణ శిబిరం-డీఈఓ గోవిందరాజులు

నమస్తే హైదరాబాద్ : సమగ్ర శిక్ష తెలంగాణ, కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ, ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న భవిత కేంద్రంలో ఆగష్టు 12న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దివ్యాంగ పిల్లలకు ఉపకరణాల నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు డీఈవో గోవిందరాజు తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 18 ఏళ్ల లోపు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు ఈ శిబిరానికి అర్హులని పేర్కొన్నారు. ఈ శిబిరానికి హాజరయ్యే పిల్లల అంగవైకల్యం కనిపించే విధంగా రెండు పా స్పోర్ట్ సైజ్ ఫొటోలు, 40 శాతం కన్న ఎక్కువ వైకల్యం ఉన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన వైకల్యం ధ్రువీకరణ పత్రం, యూనిక్ డిజబులిటీ ఐడి కార్డు లేదా దరఖాస్తు చేసుకున్న రసీదు, సదరం సర్టిఫికెట్ లేదా యూ డీఐడీ కార్డు లేని వారు ప్రభుత్వ వైద్యుని దగ్గర వైకల్యం సర్టిఫికెట్, అధార్ కార్డు, ఆదాయ ధ్రువ పత్రం లేదా రేషన్ కార్డు తీసుకొని శిబిరానికి ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు. వైద్యులు విద్యార్థులను పరీక్షించి, అవసరమైన పరికరాలను గుర్తించి, వాటిని తయారు చేయించి, మరొక శిబిరంలో ఉచితంగా అందజేస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా విలీన విద్య సమన్వయకర్త వెంకటయ్య (9491868855) గారిని సంప్రదించగలరు.

# కాంట్రాక్టర్ సత్తి రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్



ఘట్కేసర్ ఆగస్టు 7 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని 3 వ రోజు చైర్ పర్సన్ శ్రీమతి ముల్లి పావని జంగయ్య యాదవ్, మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీ సాబేర్ అలీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నారాయణ గార్డెన్ నుండి లక్కీ వైన్స్ వెళ్లే రోడ్డు మార్గంలో వర్షాలు పడటంతో, గుంతలుగా ఏర్పడినాయి. ఈ రోడ్డు మార్గంలో డాంబర్ రోడ్డు వేయడానికి మున్సిపల్ నిధులు లేకపోవడంతో, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు తీర్మానాన్ని నిరాకరించారు. ఈ గుంతలను చైర్పర్సన్ శ్రీమతి ముల్లి పావని జంగయ్య యాదవ్ చొరవతో ప్రజలకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా కాంట్రాక్టర్ సత్తి రెడ్డి తో మాట్లాడి, డస్టు మరియు కంకర వేసి లెవెలింగ్ చేసి, రోలర్ తోటి రోలింగ్ చేయడం జరిగింది. కాంట్రాక్టర్ సత్తి రెడ్డి కి చైర్ పర్సన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో 11 వ వార్డు కౌన్సిలర్ శ్రీ కడుపోల్ల మల్లేష్, మాజీ వార్డ్ మెంబర్ దేవేందర్,మున్సిపల్ మేనేజర్, వార్డ్ ఆఫీసర్స్ , ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలి.



నమస్తే హైదరాబాద్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ హనుమంతు జెండగే అన్నారు. మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం తో పాటు నర్సరీని తనిఖీ చేశారు. అనంతరం గ్రామ ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మురు గు నీరు నిల్వ లేకుండా గ్రామాల్లో స్వచ్ఛధనం పట్ల అవగాహన కలిగి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. గ్రామాల్లో ఉ న్నటువంటి సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# ఆరు నెలల వరకు పిల్లలకు తల్లిపాలు పట్టించడం చాలా మంచిది ....

## బిఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు

నమస్తే హైదరాబాద్ : ఆరు నెలల వరకు పిల్లలకు తల్లిపాలు పట్టించడం ఎంతో శ్రేయస్కరం,,,,,, బి ఆర్ యస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి,,,,, ఇప్పుడే పుట్టిన బిడ్డలకు పుట్టినప్పటినుంచి ఆరు నెలల వరకు తల్లిపాలను తప్పనిసరిగా పట్టించాలని బిఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి అన్నారు, బుధవారం మండల కేంద్రంలోని 5 అంగన్వాడీ కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడుతూ, గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వాణి జానకి ఉన్నారు

# మరమగ్గాల కార్మికులకు బతుకమ్మ చీరల స్థానంలో ఉపాది కల్పించాలి

## –సహకార సంఘాలకు ఎన్నికలు జరిపించాలి



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పాలకుర్తి మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పాలకుర్తి లోని గుడివాడ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మాచర్ల సారయ్య, ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేష్, కోశాధికారి కూరపాటి సుదర్శన్ మాట్లాడుతూ గతంలో తెలంగాణలోని పద్మశాలి చేనేత మరియు మరమగ్గాల కార్మికులకు సంబంధించిన త్రిఫ్ట్ ఫండ్ ను కొనసాగించాలని,సహకార సంఘాలకు ఎన్నికలు జరిపించాలని, మరమగ్గాల కార్మికులకు బతుకమ్మ చీరల స్థానంలో ఉపాది కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఈనెల ఆగస్టు 18 వ తేదీన జరుగబోయే తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడి ప్రత్యక్ష ఎన్నికలకు మండలంలోని పద్మశాలి కుల భాంధవులు సిద్ధంగా ఉండాలని మరియు రాబోయే నవంబర్ 5 న తెలంగాణ రాష్ట్ర రైతాంగ పోరాట యోధుడు నల్ల నరసింహులు విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఇట్టి ర్యాలీలో పాలకుర్తి మండల పద్మశాలి సంఘం పూర్వ అధ్యక్షుడు దేవసాని కృపాకర్ ,తొర్రూరు పూర్వ ఎంపీటీసీ చిదురాల ధనుంజయ,పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భైరు భార్గవ్, తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్ ,రాపోలు తిరుపతి, శ్రీరామ్ సుధాకర్,పెనుగొండ కిష్టయ్య,వల్లాల సోమనారాయణ,బిర్రు సోమేశ్వర్,పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు చిలుకమారి వెంటేశ్వర్లు,పెనుగొండ వెంకటేశ్వర్లు, చిదురాల మార్కండేయ,బమ్మెర గ్రామ అధ్యక్షులు దేవసాని నరేష్,దర్దేపల్లి గ్రామ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేశ్వర్లు,ఈరవెన్ను గ్రామ అధ్యక్షులు బిర్రు వెంకటేశ్వర్లు,వల్మిడి గ్రామ అధ్యక్షులు భారత శ్రీనివాస్, ముత్తారం గ్రామ కార్యదర్శి పిండిపోలు సత్యనారాయణ మరియు పాలకుర్తి మండల లోని వివిధ గ్రామాల అధ్యక్షులు,కార్యదర్శులు,పద్మశాలి కుల భాంధవులు పాల్గొనడం జరిగింది.

# గర్భిణీలకు బాలింతలకు అవగాహన ఏఎన్ఎం వసంత



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) తల్లిపాలు వారోత్సవాలు భాగంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం డాక్టర్ వైద్యాధికారి పూజ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాలు వారోత్సవాల్లో ఏఎన్ఎం వసంత సందర్భంగా మాట్లాడుతూ. పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి గర్భిణులు బాలింతలకు వివరించారు . అలాగే బిడ్డకు ఆరు నెలలు పూర్తయ్య వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని, ఇతర ఎలాంటి పానీయాలు పెట్టకూడదని సూచించారు. తల్లిపాలు ఆవశ్యకతను తల్లులకు అవగాహన కల్పించారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని అన్నారు. బిడ్డ శారీరక మానసిక ఎదుగుదలకు అవసరమైన కొవ్వులు పిండి పదార్థాలు ప్రోటీన్లు విటమిన్ల వంటి పోషకాలని తల్లిపాలలో సమతూకంలో ఉంటాయి. కాన్పు తర్వాత మొదటి రెండు మూడు రోజుల్లో వచ్చే ముర్రుపాలు చాలా ముఖ్యమైనవి. బావి ఆరోగ్యానికి తొలి బీజం వేసేవి ఇవే. ఇవి ఒక రకంగా తొలి టీకా లాంటివి ఉంటాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలోని. అంగన్వాడి టీచర్లు సులోచన ,ఆశా వర్కర్లు జ్యోతి, పుష్ప, అనిత ,శోభ, అండాలు, తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న సురారపు నరేష్

నమస్తే హైదరాబాద్ : ఎస్ ఎల్ పి సంస్థ మరియు ఎస్ జె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో . బుధవారం రోజున హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న, ఎల్ వి సేవా వేదిక చైర్మన్ ఎల్. వి కుమార్, హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్,ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్, స్త్రీ , శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి గార్ల చేతుల మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో జనతా టీవీ లో మండల రిపోర్టర్ పనిచేస్తున్న సూరారపు నరేష్ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ వార్త సేకరణలో భాగంగా నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు కృషి చేసిన సందర్భంగా మండల ఉత్తమ జర్నలిస్టు అవార్డు ఇచ్చినందుకు ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్టు మరియు ఎస్ జె ఆర్ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్ట్ అవార్డు తో బాధ్యత మరింతగా పెరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ పి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, ఎస్ జె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ లు సామ శ్రీధర్ ,పంజాల వెంకట్ గౌడ్, తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ, ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ షానూర్ బాబా, ఐ. వి. ఎఫ్. జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కు డిజిపి అభినందనలు



నమస్తే హైదరాబాద్ : భువనగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక హత్య కేసు క్రైమ్ నెంబర్ 279/2020 లో కేసు చేదించడంలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించి, సాక్ష్యాధారాలను పకడ్బందీగా సేకరించి నిందితుడికి ఐపిసి 302 ప్రకారం జీవిత ఖైదు శిక్ష పడేలా పని చేసిన ఎల్బి నగర్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎర్రోజు సుధాకర్ ను రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపిఎస్ అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. భవిష్యత్తులో కూడా ప్రతి కేసులో ఇదే విధంగా సమర్థవంతంగా పనిచేయాలని డిసిపి జితేందర్ ఐపీఎస్ సుధాకర్ కు సూచించారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..